నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 17, జూన్ 2024 పేజీలు: 04

## గ్రామీణ వైద్యులపై దాడులు నిలిపివేయాలి



- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు గ్రామీణ వైద్యుల వినతి..

వివరాలు 02లో..

# అనుమతుల్లేకుండా యథేచ్ఛగా మట్టి దందా

## ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు..

ప్రశ్నించిన విలేకరిపై ఎదురుదాడికి యత్నించిన దుండగులు



మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్16:

మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామ పరిధిలో అక్రమంగా ఎర్రమట్టి దందా జరుగుతుంది. పొద్దంతా రాత్రంతా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించుక పోతున్నారు. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ఎక్కడికక్కడే రెవెన్యూ, భూగర్భ శాఖ అధికారులకు మామూలు ముట్ట చెబుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. రెండు జెసిబిలు 15ట్రాక్టర్ల సహాయంతో లక్షల రూపాయల విలువ చేసే మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాల్లో గాని ప్రైవేట్ స్థలాల్లో గాని మట్టిని తరలించాలంటే తప్పనిసరిగా భూగర్భ గనుల శాఖలు, రెవెన్యూ అధికారుల పర్మిషన్ తప్పనిసరిగా అనుమతి పొందాలి. మిగతా 2లో..

# వరి వంగడాలతో రైతులు, మిల్లర్లకు లాభం



- ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి..

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వరి వంగడాలతో రైతులతో పాటు మిల్లర్లకు అధిక లాభం ఉంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నారెడ్డితో పాటు జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిలు మిగతా 2లో..



## గ్రామీణ వైద్యులపై దాడులు
# నిలిపివేయాలి

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్ 16:

గత కొన్ని రోజులుగా జిల్లాలో గ్రామీణవైద్యులపై టిఎస్ఎంసి చేస్తున్న దాడులను నిలిపివేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క ను తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం నాయకులు కోరారు, మండలంలోని తూటికుంట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు,బొమ్మినేని కొండలరావులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తండాలల్లో అత్యవసర సమయాల్లో గ్రామీణ వైద్యులుగా ప్రథమ చికిత్స అందిస్తున్నామన్నారు.ఎన్నో యేండ్లుగా గ్రామీణ వైద్యులుగా పనిచేస్తు నేడు ఒక్కసారిగా వైద్యసేవలు నిలిపివేయాలని టిఎస్ఎంసీ.హెచ్చరిస్తుండడం బాధకరమన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటులో ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ ఇచ్చి,గుర్తింపు ఇస్తామని మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రభుత్వం రక్షణ కల్పించి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని, జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని వేడుకున్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్యకు అందజేసిన వారిలో బోనకల్ మండల అధ్యక్షులు యంగల గౌతమ్,కార్యదర్శుల, బాలస్వామి ( బాలు), జిల్లా నాయకులు జెడిమూర్తి, గోపి, శ్రీనివాసరావు, హుసేన్, మరీదు కిషోర్, నాగేశ్వరరావు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## ఆదరణ సేవా ఫౌండేషన్‌కి ఫ్యాన్ అందజేసిన బోనకల్ ప్రెస్ క్లబ్-1

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి, మాగి ముఖేష్,బోనకల్ 16:

మధిర పట్టణంలో ఆదరణ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిని నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో ఫ్యాన్ అవసరం ఉందని ప్రెస్ క్లబ్ సభ్యులకి తెలియపరచగా స్పందించిన ప్రెస్ క్లబ్-1వెంటనే ఈ రోజు సాయంత్రం వృద్ధాశ్రమానికి ఫ్యాన్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి.వేలాద్రి,ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శిలు వై.గౌతమ్,షేక్ బడే ఉన్నారు.



# అనుమతుల్లేకుండా యథేచ్ఛగా మట్టి దందా

(మొదటిపేజీ తరువాయి..)

ఒక క్యూబిక్ మీటర్ మట్టికి 42 రూపాయల చొప్పున సీనరేజ్ పన్ను చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలించకపోతున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఈ దందా జరుగుతుంది. ఈ అక్రమ దంద ఏదేచగా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించి పోవడం గమనార్హం ప్రశ్నించిన విలేకరులపై దాడులు చేస్తున్నారు. దీని గురించి పట్టించుకునే నాధుడే లేడు అధికారులకు ఫిర్యాదులు అందుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.





# వరి వంగడాలతో రైతులు, మిల్లర్లకు లాభం

(మొదటిపేజీ తరువాయి..)

హాజరయ్యారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో సుమారు 195 రైస్ మిల్లులు ఉండగా వాటిలో కేవలం 30 మాత్రమే పనిచేస్తున్నాయని మిగతా మిల్లులు ప్రభుత్వానికి ధాన్యం ఇవ్వకుండా డిఫాల్ట్ లిస్టులో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని అందుకు అనుగుణంగా రైతులు సన్నాలు సాగు చేయాలని వాటికి 500 బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. అనంతరం రైస్ మిల్లర్స్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎంపికైన తేనేటి శేఖర్ రెడ్డి తోపాటు మిగతా కార్యవర్గాన్ని పలువురు శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి జగన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ కలెక్టర్‌గా సి.నారాయణరెడ్డి






**నల్లగొండ (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 16:**

నల్లగొండ జిల్లా కలెక్టర్ గా సి. నారాయణ రెడ్డి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయగా నల్గొండ జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న దాసరి హరిచందన బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నూతన జిల్లా కలెక్టర్ గా సి.నారాయణరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న ఆయన ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలను చేపట్టారు. ముందుగా నల్గొండ జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో రవి, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన కలెక్టర్ నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగానే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. నూతన జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికిన వారిలో సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ ఈ భూమయ్య, పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతీలాల్, జిల్లా కలెక్టర్ సిసిలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## బొలెరో ఢీకొని మహిళ మృతి

- చిన్నారికి గాయాలు

**వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 16:**

బొలోరో వాహనం ఢీకొని ఓ మహిళ మృతి, చిన్నారికి గాయాలు ఈ ఘటన వేములపల్లి మండల కేంద్రంలో ఆది వారం చోటుచేసుకుంది.. ఎస్.ఐ డి.విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్.ఎస్.పి క్యాంపులో నివాసముంటున్న మల్లికంటి కలమ్మ(40) అలియాస్ కళావతి భర్త సంపత్ అనే మహిళ, తన కుమార్తె కూతురు ఐషు(మనవరాలు)ను ఎత్తు కొని వేములపల్లి కేంద్రంలో ఓ పని నిమిత్తం ఉదయం సుమా రుగా 10:30 గంటలకు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వద్ద నుండి అద్దంకి-నార్కట్పల్లి రోడ్డు వెంబడి మట్టి రోడ్డుపై నడుచు కుంటూ వెళ్తున్న వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామానికి చెందిన తాళ్ల అంజిరెడ్డి తండ్రి బ్రహ్మారెడ్డి అను వ్యక్తి (టీ.ఎస్ 05 యూ.ఎఫ్ 6282) నెంబర్ గల బొలోరో వాహనంతో అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొనడంతో కలమ్మ తలకు, కాళ్లకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అవ్వగా, తన మనవరాలు ఐషు తలకి, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అవ్వడంతో అక్కడే ఉన్న మల్లికట్టి మహేష్ కుమార్, నార్ల కంటి సుధాకర్లు తన భర్త అయినా మల్లికంటి సంపత్ కు సమాచారం ఇచ్చారని, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న సంపత్ రక్త గాయాలతో పడి ఉన్న తన భార్య కలమ్మ ను, తన మనవరాలు ఐషు లను 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో సుమారుగా 11 గంటల 30 నిమిషాలకు తన భార్య కలమ్మ అలియాస్ కళావతి చనిపోయినట్లు వైద్యులు తెలిపారని, మనవరాలు ఐషు ను మెరుగైన వైద్యం నిమిత్తం మిర్యాలగూడలోని స్టార్ హాస్పిటల్ కి తరలించినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్.ఐ విజయ్ కుమార్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న అనంత చారి

- ఆర్.టి.ఐ పర్యవేక్షణ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు



**వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 16:**

మండలంలోని శెట్టిపాలెం గ్రామనికి చెందిన దివ్యంగుడు అయినటువంటి వ్యక్తి బంటు విరస్వామికి తన సొంత డబ్బుతో ఒక నెల రోజులకు సరిపోను నిత్యావసర వస్తువులు మరియు బియ్యం అందించడం జరిగింది.





## పెళ్లి కార్డుపై హీరో పవన్ కళ్యాణ్ ఫోటో

- శుభలేఖపై పవన్ కళ్యాణ్ ఫోటో, జనసేన గుర్తు
- 18న ముదిగొండ మండలంలో పెళ్లి తంతు
- పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గంలో తరచూ పలు సేవా కార్యక్రమలు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, ముదిగొండ జూన్ 16:**

ముదిగొండ మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ కుటుంబరావు (భద్ర) అనే వ్యక్తి హీరో పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు. ఈనెల 18న కుటుంబరావు పెళ్లి ఉండగా తన పెళ్లి పత్రికపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటో మరియు జనసేన గుర్తుని ముద్రించి తన అభిమానాన్ని చాటుకున్నాడు.. అంతే కాకుండా ముదిగొండ మండల జనసేన పార్టీ కో ఆర్డినేటర్ గా జొన్నలగడ్డ కుటుంబరావు (భద్ర) పని చేస్తూ పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఎన్నో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఎవరికి రక్తం కావాలన్నా నిత్యం అందుబాటులో ఉంటూ ఇప్పటికీ పదిహేను సార్లకి పైగా రక్త దానం చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం జిల్లాలోనే ఈ పెళ్లి కార్డు వైరల్ గా మారింది.

## ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్‌మ్యాన్డ్ కార్మికుల సమస్యలపై వినతి

- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మరియు ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క వినతి పత్రం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్ 16:**

బోనకల్ మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలోని ఉప ముఖ్యమంత్రివర్యులు పర్యటనలో భాగంగా విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అన్ మ్యాండ్ కార్మికులు వారు వివరించారు ఎన్పీడీసీఎల్ కంపెనీలో 2013 అనగా 10 సంవత్సరాలుగా 1600 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు పనిచేయుచున్నారు ఇందులో విద్యుత్ ప్రమాదంలో 60 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు చనిపోవడం జరిగింది. మాకు ఎటువంటి న్యాయం జరగలేదు మేము విద్యుత్ శాఖలో అతి తక్కువ వేతనంతో నిత్యం అనునిత్యం ప్రమాదపు అంచుల్లో పనిచేయుచున్నాము మాలో ఎంతోమంది విద్యుత్ సంస్థ విధులు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు. కొందరైతే అంగవైకల్యం చెంది దిక్కులేని దీన పరిస్థితిలో ఉన్నారు చాలీచాలని వేతనాలతో మా కుటుంబాన్ని పోషించుకుంటూ డిపార్ట్మెంట్ ఇచ్చే 13,734 రూపాయలల్లో కాంట్రాక్ట్ కమిషన్ ఈపీఎఫ్ ఈఎస్ఐ కటింగ్లు పోగా మిగిలిన వేతనంతో ఒక పూట తిని మరొక పూట పస్తులు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాము. మమ్మల్ని విద్యుత్ సంస్థ పర్మినెంట్ ఉద్యోగులకు గుర్తిస్తారు. అనే చిన్న ఆశతో విరామం లేకుండా పనిచేస్తున్నాము గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎస్పీడీసీఎల్ కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేశారు వారితోపాటు మాలాగే కరెంట్ పోల్ ఎక్కి పనిచేసే కటర్లు కూడా ఆర్టిజన్లలో గుర్తించారు మరియు ఇదే రాష్ట్రంలో ఉన్న మరొక కంపెనీ ఎన్పీడీసీఎల్ లో కరెంట్ పోల్ ఎక్కి పనిచేస్తున్న మమ్మల్ని మాత్రం ఆర్టిజన్గా గుర్తించలేదు ఇది న్యాయమేనా ఒక రాష్ట్రంలో పనిచేస్తూ ఒకే పని చేస్తున్న ఒకే కంపెనీలో ఒకలా గా మరో కంపెనీలో మరోక లాగా ఎంత వరకు సమాజసం కార్మికులుగా పనిచేస్తు న్న మహా పరిస్థితి గ్రహించి మమ్మల్ని కూడా ఆర్టిజన్ గుర్తించాలని కోరారు. ఈ సమస్యపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడు తూ మీ సమస్యను సాధ్యమైన త్వరలోనే పరిష్కరిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ప్రెసిడెంట్ తగరం రమేష్ వైస్ ప్రెసిడెంట్ నవీన్, తిరుపతిరావు, సురేష్, జ్వాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: సామ్సన్ రాజు

- గత ప్రభుత్వాలు నియోజకవర్గ ప్రజలపై కక్షగట్టారు
- కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది
- మద్యం గంజాయి సేవిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వివిధ సమస్యలపై ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూ 16:

డ్రైనేజీ, తాగునీటి, ఇళ్ల పట్టాలు, డబల్ బెడ్ రూమ్, వీధి దీపాలు, ఓపెన్ నాలాలతో 2వ. 3వ వార్డు పరిధిలోని పలు బస్తీ కాలనీల ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకువెళ్లి వివిధ సమస్యలను పరిష్కారం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ్సన్ రాజు తెలిపారు. ఆదివారం నాడు 2వ వార్డులోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో సామ్సన్ రాజు మాట్లాడుతూ... 2వ వార్డులో బోర్డు అధికారులు తొలగించిన 18 వేల ఓట్లను తిరిగి నమోదు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోలేదని మండిపడ్డారు. అన్న నగర్ ప్రాంతంలో గతంలో రోడ్డు పక్కన ఉన్న డబ్బాలను తొలగించడం వల్ల అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని, వాహనాలను అడ్డంగా పెట్టుకుని కొంతమంది తాగుబోతులు మద్యం, గంజాయి సేవించడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, వారి బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ఔట్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఆదివారం వివిధ సమస్యలపై పార్టీ నాయకులం అందరం కలిసి వివిధ బస్తిలలో పర్యటించి, మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ, 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# భానక నర్మదకు పుట్టింటి సారె అందించిన ఈటెల రాజేందర్

- భానుక నర్మద మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈటలకు ఘనస్వాగతం
- ఘనంగా శ్రీ పంచభూత భూమేశ్వర స్వామి 2వ వార్షికోత్సవం
- భానుక నర్మద మల్లికార్జున్ దంపతులకు ఈటల ఘన సన్మానం
- ఈటెలకు అడుగడుగునా మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన మల్లన్న దంపతులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 16:

కంటోన్మెంట్ నియోజకవర్గం 4వ వార్డు పికెట్ లోని శ్రీశ్రీశ్రీ పంచభూత భూమేశ్వర స్వామి శివ పంచాయతన శివాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామాని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈటెల రాజేందర్ తో పాటు భానుక నర్మదా మల్లికార్జున్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భానుక నర్మద మల్లికార్జున్ దంపతులను, ఈటల రాజేందర్ ను సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈటల రాజేందర్ భానుక నర్మద మల్లికార్జున్ దంపతులను ఘనంగా శాలువతో సత్కరించి, నర్మదకు పుట్టింటి సారేను అందజేశారు. ఈ సందర్భంగా బానుక నార్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ... ఆలయ ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని, శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులుగా గెలిచిన తర్వాత నియోజకవర్గానికి మొట్టమొదటి సారిగా వచ్చిన రాజేందర్ కు బిజెపి పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యదేచ్ఛగా విద్యను వ్యాపారంగా మారుస్తున్న విద్యాసంస్థలు

- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 16:

మిర్యాలగూడ పట్టణంలో బహిరంగంగానే విద్యను వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలు. చూస్తూ పట్టించుకోని అధికారులు దేనికి సంకేతాలు ఇస్తున్నారు. ఆలోచించుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ ఎంతో మందికి జీవనాధారంగా ఉన్న తరుణంలో వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది ప్రజలు వచ్చి ఉద్యోగాలు చేసుకుంటున్న వారి పిల్లల చదువులో నేషనల్ సిలబస్ కోసం చూస్తున్న సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలు నేషనల్ సిలబస్ పేరుతో విద్యాసంస్థలు స్థాపించి విద్యను వ్యాపారం కంటే ఘోరంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, అదనపు యాక్టివిటీస్ పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల రక్తం పీలుస్తున్నాయని ఆరోపించారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏమి పట్టనట్లు చోద్యం చూడడానికి ఏమీ ఆశించి స్వీకరించారో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు అంటే వారి వ్యాపార సంస్థలుగా మారిన తీరు వారి సొంత సంస్థలు కాబట్టి అనుకుందాం మరి ప్రభుత్వ అధికారులు ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ వ్యక్తులకు మోకరిల్లడం ఎంత వరకూ సమంజసమో వారి మనస్సాక్షికి వదిలేస్తున్నామన్నారు. అధికారులు వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టం ప్రామాణికతను పాటించని విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా అధికారులు మరియు రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.





# ప్రజా సమస్యల పరిష్కరించడంలో దూకుడు పెంచిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

- నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటా: ఎమ్మెల్యే శ్రీ గణేష్
- భగవంతుని ఆశీర్వాదం ఉంటే ఏదైనా సాధ్యమే: ఎమ్మెల్యే శ్రీ గణేష్
- ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు అడుగడుగునా ప్రజల ఆదర విమానాలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 16:

కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి 150 డివిజన్ లేపాక్షి కాలనీ లో వైస్ ప్రెసిడెంట్ రామారావు గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు .. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారు పాల్గొన్నారు,అనంతరం కాలనీ వాసులు క్యాటిల్ మరియు వ్యాయామం చేసుకోవడానికి షెడ్, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ గారు మాట్లాడుతూ మీ సమస్యలు అతి త్వరలోనే తీరుస్తాను, మీకు సేవ చేసే అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తూ మీకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని మీకు ఎల్ల వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహ, కోశాధికారి ప్రకాష్, కాలనీ మేంబర్స్, మరియు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



